క్లుప్తంగా

వీల్‌చైర్ అందజేత



పెద్దవంగర: లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి సంస్థ అధ్యక్షురాలు వనజపల్లి శైలజ కుమారుడు సాత్విక్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని అవుతాపురం పాఠశాలలో అంగవైకల్యం కలిగిన విద్యార్థి ఆవుల శివ కుమార్‌కు రూ.7వేల విలువ చేసే వీల్‌చైర్‌ను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, సంస్థ ప్రతినిధులు నాగవాణి, శ్రీదేవి, విజయ, ఉపాధ్యాయులు చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, రజిత, ప్రతిభ, రఘునీస్, సంధ్యారాణి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఏకశిల హోలిఏంజిల్స్ హైస్కూల్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు, గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థుల వేషధారణలు అందరిని అలరించాయి. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జ్‌లు ఐస్లీన్, మయూరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీచ్ వాలీబాల్, బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



కురవి: తొర్రూరులో ఈనెల 23 నుంచి 25వరకు జరగనున్న ఎస్‌జీఎఫ్ బీచ్ వాలీబాల్, బేస్ వాలీబాల్ పోటీలకు మండలంలోని నేరడ జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ జక్కి నాగేశ్వర్ తెలిపాడు. ఈమేరకు ఎంపికైన ప్రవీణ్(అండర్‌-19), జశ్వంత్ (అండర్‌-17), చరణ్(అండర్‌-17), కార్తీక్(అండర్‌-14)లను, చరణ్(అండర్‌-14)లను శుక్రవారం ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, హెచ్‌ఎం బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడ్వైజరీ మెంబర్‌గా మహేష్‌గౌడ్



దంతాలపల్లి: సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ ప్యానెల్ బోర్డు అడ్వైజరీ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన చీకటి మహేష్ గౌడ్ నియమితులయ్యాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తనను నియమిస్తు కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ద్విచక్రవాహనం ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

గూడూరు: ద్విచక్రవాహనం ఢీకొని ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని గాజులగట్టుకు చెందిన గోపగాని యాదగిరిగౌడ్ అనే వ్యక్తి పెట్రోల్ పంపులో తన ద్విచక్రవాహనం పక్కన పెట్టి నడుచుకుంటూ పక్కనే మరో షాపునకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతని వెనకాల మద్యం మత్తులో ముగ్గురితో వచ్చిన ఓ వ్యక్తి ఢీకొన్నాడు. వెంటనే కిందపడిపోయిన మహేందర్‌గౌడ్ తల ముందు భాగం, వెనకాల తీవ్రగాయమై రక్తస్రావమైంది. వెంటనే గుర్తించిన వ్యక్తులు అతన్ని గూడూరు సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉందని వైద్యుడు వరంగల్ ఆస్పత్రికి తరలించారు.

ఆర్టీసీ బస్సు, బొలేరో ఢీ.. తప్పిన ప్రమాదం

కేసముద్రం: ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనం ఢీకొన్న సంఘటన మండలంలోని కేసముద్రంవిలేజ్‌లో అమీరోద్దీన్ బాబా దర్గా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారంగా.. మహబూబాబాద్ నుంచి వరంగల్ వైపునకు ఆర్టీసీ బస్సు వెళ్తుండగా, ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామం నుంచి పత్తిబస్తాల లోడ్‌తో బొలేరో వాహనం కేసముద్రం వైపునకు వస్తుంది. ఈ క్రమంలో కేసముద్రంవిలేజ్‌లోని దర్గా సమీపంలోని మలుపు వద్ద ఆర్టీసీ బస్సు, బొలేరోవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. అప్పటికే అప్రమత్తమైన డ్రైవర్‌లు బ్రేకులు వేయడంతో, వాహనాల ముందుభాగాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. పత్తిని విక్రయించేందుకు బొలేరోలో వస్తున్న రైతుకు స్వల్పంగా గాయమైంది. బస్సులో ప్రయాణికులకు గాయాలు కాలేదు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దైనందిన జీవితంలో గణితం పాత్రపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల గణిత ప్రదర్శన



కురవి: శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కేసముద్రంస్టేషన్ హైస్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు..



నెల్లికుదురు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



తొర్రూరులోని సిద్ధార్థ హైస్కూల్‌లో..



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్లో..



గూడూరు: జిల్లా ఉన్నత పాఠశాలలో..



బయ్యారం: జూనియర్ కళాశాలలో..



గార్ల బాలికోన్నత పాఠశాలలో..



దోర్నకల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



చిన్నగూడూరు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, మండల అధ్యక్షుడు ముల్క మురళీ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుంజపాడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, వెంకటస్వామి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మహాపడిపూజ

నెల్లికుదురు: మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలో అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో వేముల బాబ్జి, పులి రామచంద్రు, వెన్నాకుల ఉపేందర్ దంపతులు, పులి శ్రీనివాస్ దంపతులు, గడ్డం అరుణ్‌కుమార్‌ల సహకారంతో శుక్రవారం పడిపూజ నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్, సాకేత్, శివ గురుస్వామి సమక్షంలో పాల్గొన్నారు.

సన్మానం

కేసముద్రం: కేసముద్రం రైల్వేస్టేషన్‌లో షిర్డీ ఎక్స్‌ప్రెస్ అప్‌అండ్‌డౌన్, పద్మావతి అప్‌లైన్ హాల్టింగ్ కోసం కేసముద్రంస్టేషన్‌కి చెందిన బీజేపీ జాతీయ నాయకుడు ఓలం శ్రీను కృషి చేశాడని శుక్రవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

దంతాలపల్లి: నేడు మండలానికి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ రానున్నట్లు ఆర్‌ఐ నజీముద్దీన్ తెలిపాడు. మండల కేంద్రంలో గల బాలాజీ ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తారన్నారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, నేటి ఓటమి పాటాలే రేపటి గెలుపునకు బాటలు వేస్తాయని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండాలని, వారికి సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ హామీల అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజల పక్షాన ఉంటు భవిష్యత్ కార్యాచరణ చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా అందుబాటులో ఉంటానన్నారు. అందరిని కుటుంబ సభ్యులుగా అనుకుని నమ్మితే ఎన్నికల్లో మోసం చేశారన్నారు. రెండుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన, తనను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు చెబుతున్నానని, ప్రజలు మార్పు కోరుకున్నారని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, కార్యదర్శి గోగుల రాజు, పర్కాల శ్రీనివాసరెడ్డి, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, మార్నేని రఘు, సయ్యద్ ఆదిల్ పాషా పాల్గొన్నారు.

'చలో పార్లమెంట్'ను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మహబూబాబాద్ అర్బన్: నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసి అందరికి విద్య, ఉపాధి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం చలో పార్లమెంట్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి, డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. జనవరి 12న చలో పార్లమెంట్ విజయవంతం చేయాలన్నారు. ప్రశ్నించే గొంతులను, మీడియా హక్కులను నొక్కేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ సింహాద్రి, భూక్య రాజేష్, డానీ, కదారి ఉపేందర్, మహేష్, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి పొందాలి



సర్టిఫికెట్ అందిస్తున్న డీఏఓ లక్ష్మీనారాయణ

గూడూరు: మహిళలు కుటుంబ పోషణలో నైపుణ్య శిక్షణను ఉపయోగించుకొని స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని, ఆర్థికంగా తోడ్పాటును అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 4రోజులు గిరిజన ఉపప్రణాళిక కింద అందించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు ఆయన సర్టిఫికెట్‌లు అందించారు. కార్యక్రమంలో కేవీకే మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్, శాస్త్రవేత్త రాంబాబు, ఐకేపీ ఏపీఎం రవీందర్, శిక్షకురాలు వినోద పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన



మాట్లాడుతున్న కృష్ణ నాయక్

పెద్దవంగర: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న పలురకాల సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మురబోయిన సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని వికసిత్ భారత్ యాత్ర, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీటీసీ సాయిని ఝాన్సీరవి పాలల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను పరిశీలించాలి



డ్రైయినేజీ పరిశీలిస్తున్న మున్సిపల్ పాలకవర్గం, రైల్వే అధికారులు

దోర్నకల్: రైల్వే స్థలంలో నిర్మించిన డ్రైయినేజీతో రహదారులు మూతబడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైల్వే అధికారులు పరిశీలనలోకి తీసుకోవాలని డోర్నకల్ మున్సిపాలిటీ పాలకవర్గం కోరింది. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కమిషనర్ మున్వర్ అలీ, రైల్వే ఏడీఈఎన్ ప్రకార్ సింగ్, ఐఓడబ్ల్యూ ద్రోణాచారితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్‌జైన్, అశోక్, బోరగళ్ల శరత్, విద్యుత్ శాఖ ఏఈ కిరణ్, ఎస్సై సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దంతాలపల్లి: మండలం కుమ్మరికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సుగుణ, కవితలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాజయ్య, స్టాఫ్ సెక్రటరీ హర్షవర్ధన్‌రెడ్డి, వెంకన్న, రమేష్, జాఫర్‌అలీ, శోభ పాల్గొన్నారు.

అధికారుల సర్వే

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతంపై విచారణ జరిపించాలని, కళాశాలకు కేటాయించిన స్థలానికి వెంటనే హద్దులు ఏర్పాటుచేయాలని సీపీఐ ఆధ్వర్యంలో, ఎస్‌ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ దామోదర్, ఆర్‌ఐ బాబు, సర్వేయర్ శ్రావణ్‌కుమార్ సర్వే నిర్వహించారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి, రెండు రోజుల్లో హద్దులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎస్‌ఎంసీ చైర్మన్ రమేష్, ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

పరామర్శ

నెల్లికుదురు: మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన జిల్లా నాయకురాలు నాల్లం వెంకటలక్ష్మి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఎంపీ మాలోతు కవిత, స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్‌లు బొల్లెపల్లి శ్రీనివాస్, నల్లాని నవీన్‌రావు, పర్కాల శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం..



మహబూబాబాద్ రూరల్: నిరసన తెలుపుతున్న పలు పార్టీల నాయకులు

మహబూబాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని వామపక్ష పార్టీల నాయకులు సాదుల శ్రీనివాస్, బి.విజయసారథి, గౌని అయిలయ్య, కొత్తపల్లి రవి, హలావత్ లింగన్న అన్నారు. మోదీ సర్కారు పార్లమెంటులో ఇతర పార్టీల రాజ్యసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట శుక్రవం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఆకుల రాజు, బి.అజయ్ సారథిరెడ్డి, గునిగంటి రాజన్న, పెరుగు కుమార్, సూర్యం, దేవేందర్, పాపయ్య, శంకర్, సాంబలక్ష్మి, భాగ్యమ్మ, మహేష్, శ్రవణ్, రామ్మూర్తి పాల్గొన్నారు.

గార్ల: ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గార్ల నెహ్రూసెంటర్‌లో కాంగ్రెస్, మిత్రపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, గుండా వెంకట్‌రెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, సుందర్ పాల్గొన్నారు.

బయ్యారం: ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయ్యారంలో రాస్తారోకో చేశారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్రం

తొర్రూరు: ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కేంద్ర ప్రభుత్వ తీరు ఉందని టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. నిరసనలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు రాజశేఖర్, శ్రీనివాస్, సోమయ్య, అచ్చిరెడ్డి, రాము, రోజా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆక్సిజన్ ప్లాంట్ పరిశీలన



గార్ల: రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా శుక్రవారం గార్ల సీహెచ్‌సీలో ఆక్సిజన్ ప్లాంటును సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేష్ పరిశీలించాడు. కరోనా దృష్ట్యా ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు మరమ్మత్తులు చేపిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రం చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ హనుమంతరావు, హెడ్‌నర్స్ స్వాతిబిందు, ఫార్మసిస్ట్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఆర్యవైశ్యుల వన సమారాధన

మహబూబాబాద్ రూరల్: పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 24వ తేదీ ఆదివారం వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నామని మహబుబాబాద్ ఆర్యవైశ్య సంఘం జిల్లా బాధ్యులు నాళ్ల నరసింహారావు, భువనగిరి గిరిధర్ గుప్త శుక్రవారం తెలిపారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజ, గోపూజ, వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక వన భోజనాలు ఉంటాయని తెలిపారు. ఒక గిఫ్ట్ కూపన్ ద్వారా లక్కీడ్రా తీసి గెలుపొందిన వారికి బహుమతులు ఇస్తారన్నారు.

శ్రీవారికి నవకలశ ఆరాధన అభిషేకాలు

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజల్లో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలోగల శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం శ్రీవారికి నవకలశ ఆరాధన అభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త నామిరెడ్డి సంయుక్త కుటుంబ ట్రస్ట్ చైర్మన్ నామిరెడ్డి సీతారాంరెడ్డి, హేమేంద్రాదేవి, ట్రస్ట్ సభ్యులు హరీశ్ రెడ్డి, శ్వేత, నీలిమ, హర్షవర్ధన్ రెడ్డి, సింగంశెట్టి బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



దోర్నకల్: స్థానిక ఎంపీపీఎస్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు దూర్ ప్రభుదాస్‌తోపాటు కుటుంబ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పూల్‌చంద్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఆంగోత్ లక్ష్మా, నర్సింహారావు, రుక్మేందర్‌రావు, వెంకట్రావ్, గౌసియా, కృష్ణారెడ్డి, శ్రీధర్, వినోద్, రమేష్, శేషదీపిక పాల్గొన్నారు.

మంత్రికి వినతి



గూడూరు/మహబూబాబాద్ రూరల్: మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో సెక్రటేరియట్ కార్యాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఏర్పాటుకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గూడూరు పీఏసీఎస్ డైరెక్టర్ వేం శ్రీనివాస్‌రెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

నివాళి

మహబూబాబాద్ రూరల్: విప్లవ వాగ్గేయకారుడు, ప్రజాకవి సుబ్బారావు పాణిగ్రాహి కలలుగన్న సమసమాజ స్థాపన కోసం కళాకారులు విప్లవ ఉద్యమంలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కార్యదర్శి ఈర్ల వెంకన్న అన్నారు. శుక్రవారం సుబ్బారావు వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బిల్లకంటి సూర్యం, గుండె శ్రీను, ఈసం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

పెద్దవంగర: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని భరతమాత యూత్ అధ్యక్షుడు సాయి ప్రసన్న అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బుధారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణిత సెమినార్ పత్రం అందజేత

గార్ల: గణిత దినోత్సవంను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీ నందు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన గణిత సెమినార్‌లో గార్ల మండలం మద్రిగూడెం పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు పాపావత్ యాదగిరి తను రూపొందించిన గణిత సెమినార్ పత్రాన్ని గణిత శాస్త్రవేత్తలకు అందజేశారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

గార్ల: మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ ప్రకటించారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన కొనసాగించేందుకు ఎంపీడీఓ రవీందర్ అన్ని ఏర్పాట్లు చేశారు. తీరా సమావేశం కొనసాగిద్దామనే సమయానికి సీతంపేట ఎంపీటీసీ జి.నాగమణి, ఎంపీపీ శివాజీచౌహాన్ మాత్రమే సమావేశంకు హాజరయ్యారు. దీంతో సమావేశంను వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించాడు.

కార్మిక ఉద్యమాల నేత వెంకటస్వామి



మహబూబాబాద్ రూరల్: కార్మిక ఉద్యమాల నేత కాకా గడ్డం వెంకటస్వామి అని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ అన్నారు. పట్టణంలోని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ క్యాంప్ కార్యాలయంలో కాకా గడ్డం వెంకటస్వామి జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లుచారి పాల్గొన్నారు.